# శాతవాహన నూతన భవన నిర్మాణానికి కేంద్ర మంత్రి శంకుస్థాపన...

● బండి సంజయ్ సహకారాన్ని మరువలేమని పేర్కొన్న వైస్ ఛాన్సలర్...







**కరీంనగర్,జూన్22(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు మధ్యాహ్నం శాతవాహన విశ్వవిద్యాల యంలో నూతనంగా నిర్మించనున్న కొత్త అకడమిక్ భవనం, ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దాదాపు రూ. 7కోట్ల 28 లక్షల అంచనా వ్యయంతో కొత్త అకడమిక్ భవనం, రూ. 2.85 కోట్ల అంచనా వ్యయంతో ప్రహరీగోడను నిర్మించనున్నారు. అకడమిక్ భవన్ నిర్మాణానికయ్యే నిధులను రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం పీఎం ఉష్రశ్రీ పథకం నుండి నిధులను మంజూరు చేసింది. శాతవాహన వర్సిటీ అంతర్గత నిధులతో ప్రహరీ గోడను నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధికారులతో కలిసి ఆ ప్రాంగణమంతా కలియ తిరిగారు. విద్యార్థులతో ముచ్చటిస్తారు. యూనివర్సిటీ అభివృద్ధి, నిధుల కేటాయింపు విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చూపుతున్న చొరవ మరువలేనిదని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ అన్నారు. విద్యార్థులు, అధ్యాపకుల పక్షాన సంజయ్ ను ఘనంగా సన్మానించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జె. రవికుమార్ తోపాటు విశ్వవిద్యాలయ క్యాంపస్, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహంను ఆవిష్కరించిన మినిస్టర్ పొన్నం ప్రభాకర్..




**కరీంనగర్ జిల్లా, జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చింతకుంట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహంను ఆవిష్కరించిన మినిస్టర్ పొన్నం ప్రభాకర్ గౌడ్ అనంతరం, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ మొట్ట మొదటి గోల్కొండ ను పరిపాలించిన రాజు వారి విగ్రహాలు గ్రామ గ్రామాన ఏర్పాటు చేస్తున్నారు, సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను భావితరాలకు అందించాలని కోరారు. ముఖ్యంగా రాష్ట్రం మొత్తం ఉపాధి పతకం ద్వారా ప్రతి కల్లు గీత కార్మిక సొసైటీలు తాటి మరియు ఈత మొక్కలు దాదాపు 40 లక్షలు పెంచుతున్నము ఇట్టి మొక్కలు గౌడ సంఘం నాయకులు చెరువతీసుకొని మొక్కల పెంపకం ఈ సంవత్సరం వనమహోత్సవం లో నాటాలని కోరారు. అంతే కాక చింతకుంట గ్రామానికి 15 లక్షలతో మాడ్రాన్ కళ్ళు మరువ కోసం నిధులు కేటాయిస్తున్నాను. ఈ తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం కార్యక్రమంలో అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్, సర్వాయి పాపన్న గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరిశరములు గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్,పొన్నం సత్యం గౌడ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల స్వామి గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పొన్నం సత్యం గౌడ్, చింతకుంట గ్రామ అధ్యక్షులు పెరుమండ్ల రామస్వామి గౌడ సంఘం నాయకులు పిల్లి మహేష్ గౌడ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, స్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మదుపు మోహన్, అనిల్ తో పాటు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు..

# గుండాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పొలాను వెంకన్న ఏన్నిక




**యాదాద్రి జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నికలు మండల పార్టీ మాజీ అధ్యక్షులు పొలాను వెంకన్న అధ్యక్షతన నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకులు జేరిపోతుల కుమారు మరియు నియోజకవర్గ ఇంచార్జ్ రేగు బాల నర్సయ్య పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ అధ్యక్షులుగా పొలాను వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా కోర్నే బాబురావు, ఉపాధ్యక్షులుగా ఉట్ల కేషన్ ,కార్యనిర్వాహక కార్యధర్శులుగా బద్దం సుధాకర్ రెడ్డి, గడ్డం బుచ్చి రాములు, కాపర్తి జోసెఫ్,ఆవుల శ్రీనివాస్, కార్యదర్శులుగా టల్లం యాదగిరి, బొడిగ జగన్, గుబ్బ సత్తయ్య, కడారి బాల నరసయ్య, కోశాధికారిగా రెడ్డి రాజుల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా వుట్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా వల్లాల పాపయ్య, సీతారాంపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా బొడిగ జగన్, అంబాల గ్రామ శాఖ అధ్యక్షుడిగా తాటికొండ యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా బద్దం సుధాకర్ రెడ్డి, మరిపడిగా గ్రామ శాఖ అధ్యక్షులుగా రెడ్డి రాజుల మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా జాలిగామ సుదర్శన్ రావు, పెద్ద పడిశాల గ్రామ శాఖ అధ్యక్షులుగా గడ్డం బుచ్చి రాములు, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు లింగమల్లు, ఉపాధ్యక్షులుగా రణమల్ల అంజిరెడ్డి, తురకలశాపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా కాపర్తి జోసఫ్, ప్రధాన కార్యదర్శిగా సోమ సాయిలు, గుండాల మండల కేంద్రం అధ్యక్షులుగా ఆవుల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి చేరిపోతుల కుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్చార్జి రేగు బాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి ఒక రాజకీయ జోకర్: ప్రణవ్

● కాళేశ్వరం, లిక్కర్ స్కామ్‌ల చుట్టూ కేసీఆర్ కుటుంబం!




**హుజురాబాద్,జూన్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ ఆదివారం బీఆర్ఎస్ నాయకుడు కౌశిక్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కౌశిక్ రెడ్డిని 'రాజకీయ జోకర్' గా అభివర్ణించిన ప్రణవ్, బెదిరింపులు, వసూళ్లే కౌశిక్ రెడ్డి రాజకీయమని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, కవితల అవినీతిని కప్పిపుచ్చుకోవడా నికి కౌశిక్ రెడ్డిని అడ్డుపెట్టుకుం టున్నారని ప్రణవ్ విమర్శించారు. హుజురాబాద్ పట్టణ పరిధిలోని దమ్మక్కపేటలో రూ. 20 లక్షలతో చేపట్టిన పైప్ లైన్ పనులను ప్రారంభించిన అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కల్వకుంట్ల కుటుంబానికి తొత్తులుగా మారిన వ్యక్తులు తప్పు చేసినా అది ఒప్పు అన్నట్లుగా కేటీఆర్, హరీష్ రావు మాట్లాడటం సిగ్గుచేటు. అసలు కేసు ఎందుకు అయ్యిందో బీఆర్ఎస్ నాయకులు గమనించాలి" అని అన్నారు.ఒక గ్రానైట్ వ్యాపారిని బెదిరించి రూ. 50 లక్షలు డిమాండ్ చేయగా, వ్యాపారి భార్య సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ప్రణవ్ వెల్లడించారు. "ఏదో ఉద్యమం చేసి రిలీజ్ అయిన వ్యక్తిలాగా సోషల్ మీడియాలో కౌశిక్ రెడ్డి బిల్డప్ ఇవ్వడం చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారు. ఎలాంటి తప్పు చేయకపోతే ముందస్తు బెయిల్‌కు ఎందు కు వెళ్ళాడు?" అని ప్రణవ్ ప్రశ్నించారు. ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి చిల్లర వీధిరౌడీలాగా, రాజకీయ జోకర్ లాగా ప్రవర్తించడం సిగ్గుచేటని ఆయన ధ్వజమెత్తారు.మహిళ ఫిర్యాదు చేస్తే అది ఫాల్తు కేసా అని కేటీఆర్, హరీష్ రావును ప్రణవ్ నిలదీశారు. కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు రూ. 25 లక్షలు ఇచ్చానని వ్యాపారి చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో అనేక మందిని కౌశిక్ రెడ్డి ఇబ్బందులకు గురి చేశారని, స్వయంగా బాధితులే ప్రెస్ మీట్ పెట్టి చెప్పారని ఆయన గుర్తు చేశారు. మరోసారి కౌశిక్ రెడ్డి స్థాయికి మించిన మాటలు మాట్లాడితే గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు.హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని ప్రణవ్ పునరుద్ఘాటించారు. ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, భవిష్యత్‌లో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. హుజురాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుంచి తెలంగాణలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు

● ఆ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



**హైదరాబాద్ జూన్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రానున్న ఐదు రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాలకు పిడుగులతో కూడిన వర్షాలపై ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని అధికారులు హెచ్చరించారు. ఈ వర్షాలు వానాకాలం పంటలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని వాతావరణ శాఖ పేర్కొంది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం చల్లబడనుంది. రాబోయే ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాల ప్రభావంతో.. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదవుతాయని, ఇది నిప్పులు చెరిగే వేసవి నుంచి ప్రజలకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా.. కొన్ని జిల్లాలకు పిడుగులు, బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షాలపై ప్రత్యేక హెచ్చరికలు జారీ అయ్యాయి. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఎల్లో అలర్ట్‌ను జారీ చేశారు. ఈ జిల్లాల్లో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. పిడుగుల ప్రమాదం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని, విద్యుత్ స్తంభాలు, పెద్ద చెట్ల కింద ఆశ్రయం పొందరాదని హెచ్చరించారు. మిగిలిన జిల్లాల్లోనూ ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది. ఈ వర్షాలు వేడి గాలుల నుంచి ఉపశమనాన్ని ఇవ్వడమే కాకుండా.. భూగర్భ జలాలను రీఛార్జ్ చేయడానికి కూడా దోహదపడతాయి. తెలంగాణకు రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత కొన్ని రోజుల వరకు భారీగా వర్షాలు కురిసినా.. తర్వాత కొన్ని రోజులు ఎండలతో ప్రజలు సతమతం అయ్యారు. తర్వాత మళ్లీ వర్షాలు ఎక్కువగా కురవలేదు. నేటి నుంచి మళ్లీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ భారీ వర్షాలు వ్యవసాయ రంగానికి, ముఖ్యంగా వానాకాలం పంటల సాగుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. హైదరాబాద్, దాని పరిసర జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు కూడా ఎల్లో అలర్ట్ జారీ కావడంతో నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో కురిసే వర్షాల వల్ల ట్రాఫిక్ అంతరాయాలు, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోయే అవకాశం ఉంది. నగరపాలక సంస్థలు, ట్రాఫిక్ పోలీసులు ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. నేటి నుంచి తెలంగాణలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు.. ఆ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ..పిడుగులతో కూడిన వర్షాల సమయంలో ప్రజలు చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు. ఇంట్లో ఎలక్ట్రికల్‌కు సంబంధించి పరికరాలు వాడే సమయంలో జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈదురు గాలుల వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ శాఖ అంచనా ప్రకారం.. రానున్న ఐదు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయి.



# 2వ వార్డు కాలనీ వాసులకు అందుబాటులో బోర్ వెల్

**పరకాల, జూన్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు లో గత కొంతకాలంగా పనిచేయకుండా ఉన్న బోర్వెల్‌ను, పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకులు బొచ్చు జెమిని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, సిబ్బందితో బోరింగ్‌ను రిపేర్ చేయించారు. కాలనీ వాసులకు బోర్వెల్ అందుబాటులోకి రావడంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కార్యవర్గం ఎన్నిక

\- అభినందించిన కాట శ్రీనివాస్ గౌడ్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని బండ్లగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని మాజీ సర్పంచ్ ముత్యాల జయమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యవర్గం లో వడ్డె గోపాల్ ని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకోగా, ఇతర గ్రామ నాయకులను కమిటీ సభ్యులుగా నియమించారు.ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ని నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన బాధ్యతలు చేపట్టిన వారిని కాట శ్రీనివాస్ గౌడ్ గౌరవంగా సన్మానించి, వారికి అభినందనలు తెలిపారు.

# కలెక్టర్‌ను కలసిన సంగారెడ్డి జిల్లా ప్రజాప్రతినిధులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల కాలంలో సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పి. ప్రావీణ్య ను సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు లు మర్యాదపూర్వకంగా కలిశారు.కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలసి పుస్తకాలను అందజేసి ఎమ్మెల్యే లు కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ తో వారి నియోజకవర్గాల స్థితిగతులపై చర్చించారు. డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తదితరులు ఉన్నారు.

# దైద రవీందర్‌ను సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రామన్నపేట జూన్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గం రాష్ట్ర నాయకులు దైద రవీందర్ కి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం కావడం జరిగింది.కావున దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండాల నర్సింహా గౌడ్ మాజీ సర్పంచ్ గుండాల నర్సింహా గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోయగూర శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ మహారాజ్,జడల శాంతి కుమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించడం జరిగింది.




# సినీ పరిశ్రమలో మరో విషాదం
# బాహుబలి నటుడు తుషార్ ఆత్మహత్య



%ఇటీవల ఇండస్ట్రీలో విషాద సంఘటనలు చోటు చేసుకుంటూ ఉండడం మనం చూస్తూనే ఉన్నాం. తాజాగా మరాఠీ సినిమా, టెలివిజన్, నాటక రంగాల్లో గుర్తింపు పొందిన నటుడు తుషార్ ఘడిగాంకర్ ఈ రోజు ముంబైలోని గోరేగావ్ వెస్ట్‌లో ఉన్న తన అద్దె ఇంట్లో మృతదేహంగా కనిపించారు. ఆయన వయసు 34 సంవత్సరాలు. ప్రాథమిక సమాచారం మేరకు ఇది ఆత్మహత్యగా భావిస్తున్నారు. పోలీసుల అందించిన వివరాల ప్రకారం, రామ్ మందిర్ రోడ్లో ఉన్న ఒక నివాసం నుంచి కంట్రోల్ రూమ్‌కు ఫోన్ రావడంతో వారు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే తుషార్ అపస్మారక స్థితిలో అవచేతనంగా నేలపై పడి ఉన్నారు. వెంటనే అతన్ని సమీపంలోని ట్రామా కేర్ ఆసుపత్రికి తరలించినా, అప్పటికే ఆయన మృతిచెందినట్టు వైద్యులు ధృవీకరించారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, తుషార్ ఘడిగాంకర్ తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యాడు. గత కొన్ని సంవత్సరాలుగా అతనికి వినోద రంగంలో సరైన అవకాశాలు లభించకపోవడం, అలాగే ఆర్థిక సమస్యలు, తీవ్ర మద్యం అలవాటు వంటి కారణాల వల్ల ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. పోలీసులు ఇంట్లో ఎటువంటి సూసైడ్ నోట్ లభించలేదని తెలిపారు. అయితే కుటుంబ సభ్యుల నుండి వాంగ్మూలాలు తీసుకున్నారు .తుషార్ ఘడిగాంకర్, మరాఠీ సినిమా, టెలివిజన్ మరియు నాటకరంగాలలో తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా "సంగీత్ బిబాత్ అఖ్యాన్" అనే ప్రఖ్యాత సంగీత నాటకంలో ఆయన పాత్రకు మంచి గుర్తింపు లభించింది. అలాగే తన సొంత నిర్మాణ సంస్థ "ఘంటా నాద్ ప్రొడక్షన్" బ్యానర్ కింద మ్యూజిక్ వీడియోలను కూడా రూపొందించారు. తుషార్ మృతిని ఆయన స్నేహితుడు అంకుర్ విఠల్‌రావ్ వాధవే ధృవీకరించారు. తుషార్ చాలా రోజులుగా మానసికంగా బాధపడుతున్నాడు అని పేర్కొన్నారు. ఇతను బాహుబలి చిత్రంలో కూడా నటించాడు.

# విజయ్ దేవరకొండపై కేసు నమోదు.. దర్యాప్తు చేస్తున్న ఏసీపీ



టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ కొత్త వివాదంలో చిక్కుకున్నారు. ఏప్రిల్ 26వ తేదీన రెట్రో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి విజయ్ దేవరకొండ చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు. 500 ఏళ్ల కింద ట్రైబల్స్ కొట్టుకున్నట్టు పాకిస్తాన్ వాళ్ళు బుద్ధి లేకుండా చేసే పనులు ఇవి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని ట్రైబల్ లాయర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. గిరిజన సంఘాల ఆందోళనతో పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ మధ్యకాలంలో విజయ్ దేవరకొండపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు కావడం ఇది రెండోసారి. ఇదివరకే సంజీవరెడ్డి నగర్ పోలీస్ స్టేషన్ లో ఆయనపై కేసు నమోదైంది. ఈ కారణంతో ఇప్పుడు రాయదుర్గం పోలీసులు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద విజయ్ దేవరకొండపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. హీరో వ్యాఖ్యలపై విచారణ జరుపుతున్నట్లు వారు వివరించారు. పహల్గామ్ దాడులను గిరిజన యుద్ధాలతో పోల్చడం.. ఈ కేసులకు కారణమైంది. అయితే ఈ వివాదంపై విజయ్ దేవరకొండ వివరణ ఇస్తూ క్షమాపణలు చెప్పారు. అయిన కూడా ఆదివాసులు, గిరిజన సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడంతో పాటు చాలాచోట్ల ఆ సంఘాల ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. మరి ఈ వివాదం ఇంకెంత ముదురుతుందో చూడాలి. ఇప్పుడవే వ్యాఖ్యలు ఆదివాసులను అవమానించేలా ఉన్నాయంటూ ట్రైబల్స్ మే1న తమిళ స్టార్ హీరో సూర్య (%ాబతీఱఖ%) నటించిన రెట్రో సినిమా విడుదల నేపథ్యంలో ఏప్రిల్ నెల 26న నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అదే సమయంలో పెహాల్గాం ఉగ్ర దాడికి సంబంధించిన వార్తలు పతాక స్థాయిలో ఉన్న నేపథ్యంలో ఆ ఉగ్రదాడిని ఖండిస్తూ కొన్ని కామెంట్స్ చేశారు. 'పాకిస్తాన్ మీద ఇండియా ఎటాక్ చేయాల్సిన పనే లేదని.. అక్కడి ప్రజలకే విరక్తి వచ్చి వాళ్ల ప్రభుత్వం మీద ఎటాక్ చేస్తారన్నారు. కరెంట్, నీళ్లు లేకుండా ఆ దేశంలో పరిస్థితులు ఇదే విధంగా కంటిన్యూ అయితే.. 500 ఏళ్ల క్రితం ట్రైబల్స్ కొట్టుకున్నట్లు బుద్ధి లేకుండా పని లేకుండా కొట్లాడుతారన్నారు. మనమంతా సమష్టిగా కలిసి ఉండాలి' అని అన్నారు. లాయర్స్ అసోసియేషన్ బాపూనగర్ అధ్యక్షుడు కిషన్‌రాజ్ చౌహాన్ కిషన్ సహా గిరిజన సంఘాలు తప్పుబట్టాయి. ఈ కామెంట్స్ ఆదివాసీల సంస్కృతి, జీవన విధానాన్ని అవమానించేలా ఉన్నాయని వారు ఆరోపించారు. హీరో విజయ్ దేవరకొండపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆ కేసు నమోదు చేశారు. తర్వాత ఏం జరుగబోతుందనే ఇప్పుడు ఆసక్తికరంగా మరింది. ఇదిలాఉంటే విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రం ఇప్పటికే విడుదల కావాల్సి ఉండగా వాయిదాల మీద వాయిదాలు పడుతూ వస్తోంది. జూలై చివరి వారంలో ఈ సినిమాను రిలీజ్ చేయాలని మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కాగా, షెడ్యూల్డ్ తెగల వారిని ఎంతో గౌరవిస్తూ, వారిని దేశంలో అంతర్భాగంగా భావిస్తాను. వారిని బాధపెట్టే లేదా లక్ష్యంగా చేసుకునే ఉద్దేశం తనకు ఏ మాత్రం లేదని పోస్ట్‌లో తెలియజేశాడు విజయ్ దేవరకొండ. దేశం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చే సమయంలో, తన కిషన్‌రాజ్ చౌహాన్ కిషన్ సహా గిరిజన సోదరుల వలె తెలియజేశాడుభావించే భారతీయులలో ఏ ఒక్క వర్గాన్ని కూడా తాను ఉద్దేశపూర్వకంగా ఎలా వేరు చేస్తాను. నేను ఉపయోగించిన "ట్రైబ్" అనే పదం శతాబ్దాల క్రితం ప్రపంచవ్యాప్తంగా మానవ సమాజం తెగలు, కుటుంబాలుగా ఏర్పడి, తరచుగా సంఘర్షణలుకాలాన్ని సూచించే ఉద్దేశంతోనే ఉపయోగించాను. నా సందేశంలో ఏదైనా భాగం అపార్థం చేసుకున్నా లేదా ఎవరినైనా బాధించి ఉన్నా, క్షమాపణలు తెలుపుతున్నానని విజయ్ దేవరకొండ ట్వీట్ లో తెలిపాడు.

# కుర్ర హీరోయిన్స్ .. రశ్మికను చూసి నేర్చుకోండి



ప్రస్తుతం ఇండస్ట్రీని షేక్ చేస్తున్న హీరోయిన్ ఎవరు అంటే టక్కున రశ్మిక మందన్న అని చెప్పుకొచ్చేస్తారు. గత కొన్నేళ్లుగా రశ్మిక పట్టిందల్లా బంగారమే అని చెప్పొచ్చు. ఛలో సినిమాతో తెలుగు తెలుగు పరిచయమైన రశ్మిక.. గీత గోవిందం సినిమాతో నేషనల్ క్రష్ గా మారిపోయింది. ఈ సినిమా తరువాత తెలుగులో స్టార్ హీరోల సరసన నటిస్తూ స్టార్ హీరోయిన్ గా మారింది. ఒక్క తెలుగులోనే కాకుండా తమిళ్, హిందీ భాషల్లో కూడా ఆమె తన సత్తా చాటుతూ వస్తుంది. పాన్ ఇండియా సినిమాలకు బ్రాండ్ అంబాసిడర్ గా మారింది రశ్మిక. అనిమల్, పుష్ప 2, ఛావా సినిమాలతో వెయ్యి కోట్ల హీరోయిన్ గా మారిన ఈ చిన్నది ఇప్పుడు కుబేర సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. రశ్మిక ఇంతగా సక్సెస్ ను అందుకోవడానికి ప్రధాన కారణం ఆమె స్క్రిప్ట్ సెలక్షన్ అని చెప్పాలి. వరుస పాన్ ఇండియా సినిమా కథలను ఎంచుకోవడమే కాకుండా వాటిల్లో తన పాత్రకు ప్రాధాన్యత ఉండేలా చూసుకుంటుంది. అదే ఆమెను టాప్ లో నిలబెట్టాయి. ఇక ప్రస్తుతం ఇండస్ట్రీని ఏలుతున్న ఏకైక హీరోయిన్ రశ్మిక అని మాట్లాడుకుంటున్నారు. బాలీవుడ్, టాలీవుడ్ లో కూడా మంచి కథలను ఎంచుకొని వరుస విజయాలను అందుకుంటుంది . ఇక రశ్మిక వరుస విజయాలను అందుకోవడం చూసినా కొందరునెటిజన్స్..ఆమెను చూసి మిగతా హీరోయిన్స్ నేర్చుకోవాలని కామెంట్స్ పెడుతున్నారు. నిజం చెప్పాలంటే టాలీవుడ్ లో టాప్ హీరోయిన్ గా కొనసాగుతున్న వారు ఇప్పుడు ఎవరూ లేరు .ఎందుకంటే వరుస విజయాలను అందుకున్న హీరోయిన్స్ తెలుగులో ఇప్పుడు లేరు. పూజా హెగ్డే ఐరన్ లెగ్ కు బ్రాండ్ అంబాసిడర్ గా మారింది. మృణాల్ ఈ మధ్యకాలంలో తెలుగులో ఎలాంటి సినిమా చేయలేదు. అనుష్క, కాజల్, త్రిష, తమన్నా వీరందరూ తెలుగులో అప్పుడప్పుడు కనిపించడమే తప్ప వరుస విజయాలను దక్కించుకున్నది లేదు. ఇక కుర్ర హీరోయిన్స్ గురించి అందరికీ తెలిసిందే. శ్రీలీల సినిమాలు చేస్తుంది కానీ విజయాన్ని అందుకోలేకపోతుంది. కృతి శెట్టి, వైష్ణవి చైతన్య లాంటివారు ఒక్క సినిమాకే పరిమితమయ్యారు. వీరందరూ తెలుగులో ఒక హిట్ ఇచ్చి ఆ తర్వాత అంత పెద్ద హిట్ కోసం ఇప్పటికి ఎదురు చూస్తూనే ఉన్నారు. ఇక సాయి పల్లవి విషయానికొస్తే ఆమె రశ్మిక కన్నా చాలా సెలెక్టెడ్ గా కథలను ఎంచుకుంటూ వస్తుంది. అందుకే ఆమె లెక్క వేరు అని చెప్పొచ్చు. ఈ లెక్కన తెలుగులో నెంబర్ వన్ పొజిషన్ లో ఉన్న ఏకక హీరోయిన్ రశ్మిక అనే చెప్పాలి. ప్రస్తుతం ఇండస్ట్రీలో కొత్త హీరోయిన్లకు కానీ, ఇప్పుడున్న హీరోయిన్స్ శ్రీలీల సినిమాలు చేస్తుంది కానీ విజయాన్ని కానీ.. నెంబర్ వన్ పొజిషన్ లో ఉండాలంటే మాత్రం కథలను ఆచితూచి ఎంచుకోవాలి అనేది రశ్మిక దగ్గరుండి నేర్చుకోవాల్సిందే. ఏదిఏమైనా రశ్మిక టాలీవుడ్ లో మాత్రమే కాదు ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా కొనసాగుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది.

# టీవీలో తండేల్ మూవీ ప్రీమియర్ షో.. రాజు ఎప్పుడొస్తున్నాడంటే..!




నాగ్ చైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన చిత్రం తండేల్. యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి కలయికలో వచ్చిన 'తండేల్'చిత్రాన్ని చందూ మొండేటి తెరకెక్కించగా, ఈ మూవీకి వచ్చిన ఆదరణ అంతా ఇంతా కాదు. ఈ చిత్రం రూ.106 కోట్లకు పైగా ప్రపంచ వ్యాప్తంగా గ్రాస్ వసూల్ చేసిందని తండేల్ నిర్మాతలు ప్రకటించారు. రూ.70 కోట్లతో ఈ చిత్రాన్ని బన్నీ వాసు నిర్మించారు. గీతా ఆర్ట్స్ అధినేత, టాలీవుడ్ అగ్ర నిర్మాత అల్లు అరవింద్ సమర్పించిన సంగతి తెలిసిందే. లవ్, యాక్షన్, దేశభక్తి మిళితమైన ఈ చిత్రం ఆడియెన్స్ నుంచి సూపర్బ్ రెస్పాన్స్ ను సొంతం చేసుకుంది. థియేటర్ల వద్ద 'తండేల్' మూవీ కలెక్షన్ల ప్రభంజనం సృష్టించగా, అటు ఓటీటీలోనూ మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఈ చిత్రం ఇప్పుడు బుల్లితెర ప్రేక్షకులను కూడా అలరించడానికి సిద్ధంగా ఉంది. జూన్ 29న, 2025న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో టెలివిజన్ ప్రీమియర్ కి రెడీ అయింది. ఈ మేరకు సదరు సంస్థ అధికారికంగా ప్రకటిస్తూ తమ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఈ క్రమంలో చైతన్య, సాయి పల్లవి జంట రెండు తెలుగు రాష్ట్రాల టీవీ ఛానళ్లలో సందడి చేయనున్నారు. ఆదివారం రోజు ఈ జంట ప్రేక్షకులకి మంచి వినోదం పంచనున్నారు. తండేల్ సినిమాలో మ్యూజిక్‌తో పాటు చైతన్య, సాయి పల్లవి నటనకు కూడా విమర్శకుల నుంచి ప్రశంసలు లభించాయి. మొత్తమ్మీద ఈ డీసెంట్ ఎమోషనల్ లవ్ డ్రామా, బలమైన ఎమోషన్స్ అండ్ ఫీల్ గుడ్ సీన్స్ తో సాగుతూ బాగా ఆకట్టుకుంది. డీసెంట్ టేకింగ్ సినిమా స్థాయిని పెంచాయి. దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి స్వరాలు అందించారు. సంగీతం కూడా ఎంతగానో ఆకట్టుకుంది. తండేల్ సక్సెస్ తో ఫుల్ జోష్ లో ఉన్న చైతన్య తన తర్వాతి సినిమాను కార్తీక్ దండు దర్శకత్వంలో చేస్తున్న సంగతి తెలిసిందే. చైతూ కెరీర్లో 24(%చీజ%24)వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ మూవీ థ్రిల్లర్ గా తెరకెక్కుతోంది. మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు వృష కర్మ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారు.

# దీపిక పదుకొణెకి మళ్లీ కౌంటర్
# సందీప్ రెడ్డి వంగా వదిలేలా లేడుగా




సందీప్ రెడ్డి వంగా ఏదీ మనసులో దాచుకునే రకం కాదన్న విషయం తెలుగు ఆడియన్స్‌కి బాగా తెలుసు. ఇది ఆయన ఇంటర్వ్యూలు చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది. తాను అనుకున్నది అనుకున్నట్లుగా తీస్తారు.. దానిపైనే నిలబడతారు సందీప్ రెడ్డి. తన సినిమాలపై ఎలాంటి వివాదాలు చెలరేగినా వాటికి కనీసం అంటే కనీసం కూడా రియాక్షన్ ఇవ్వరు. ఒక వేళ ఇచ్చినా ఆయన మాటలకి ఆ వివాదం ఇంకా పెద్దది అవుతూ ఉంటుంది. అలాంటి సందీప్ రెడ్డి ఇటీవల ఓ స్టార్ హీరోయిన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఓ ట్వీట్ పెట్టిన సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో తాను తీయబోతున్న 'స్పిరిట్' సినిమా విషయంలో ఈ వివాదం చెలరేగింది. అయితే ఆ హీరోయిన్ దీపిక పదుకొణె అన్న విషయం ఫ్యాన్స్‌కి తెలియనిది ఏం కాదు. ఈ వివాదం చెలరేగినప్పటి నుంచి సందీప్‌పై బాలీవుడ్ డైరెక్టర్లు కొంతమంది సెటైర్లు కూడా వేశారు. అయినా కూడా సందీప్ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా వెంటనే త్రిప్తి డిమ్రిని స్పిరిట్ సినిమాలో హీరోయిన్‌గా తీసుకొని షాకిచ్చారు. ఇలాంటి వేళ సందీప్ పెట్టిన లేటెస్ట్ ట్వీట్ కూడా వైరల్ అవుతోంది. తాను తీసిన తొలి హిందీ చిత్రం 'కబీర్ సింగ్' విడుదలై ఆరేళ్లు అయింది. దీంతో సందీప్ రెడ్డి ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. అలాంటి సందీప్ రెడ్డి ఇటీవల ఓ స్టార్ హీరోయిన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఓ ట్వీట్ పెట్టిన సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో తాను తీయబోతున్న 'స్పిరిట్' సినిమా విషయంలో ఈ వివాదం చెలరేగింది. అయితే ఈ పోస్ట్ దీపిక పదుకొణెకి కౌంటర్‌గా పెట్టిందే అంటూ బాలీవుడ్ మీడియా వాదిస్తుంది. దీనికి కారణం కబీర్ సింగ్ హీరో షాహిద్ కపూర్ లేకుండా కేవలం కియారా అద్వాణీ ఉన్న పోస్టర్‌నే షేర్ చేశారు సందీప్ రెడ్డి. ఇలా కియారా ఫొటోను మాత్రమే షేర్ చేయడం వెనుక ఓ అంతరార్థం ఉందని నెటిజన్లు అంటున్నారు. దీపిక పదుకొణెతో వివాదం వేళ కావాలనే కియారాను ప్రశంసించేందుకే సందీప్ రెడ్డి ఇలా పోస్టర్ షేర్ చేశారని పోస్టులు పెడుతున్నారు నెటిజన్లు.

# అల్లు అర్జున్ ఫ్యాన్స్‌కి బ్యాడ్ న్యూస్
# 'శక్తిమాన్' సినిమాపై డైరెక్టర్ క్లారిటీ




పుష్ప 2 సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్ రికార్డుల్ని బద్దలుగొట్టిన అల్లు అర్జున్ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం నుంచి బెస్ట్ యాక్టర్‌గా గద్దర్ అవార్డ్‌ని కూడా అందుకున్నారు. ఇక బన్నీ తర్వాత ఏ సినిమా చేస్తారా అని ఫ్యాన్స్ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అయితే అల్లు అర్జున్ చేతిలో త్రివిక్రమ్‌తో ఓ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సహా అట్లీతో ఓ సినిమా కూడా ఉంది. ఇలాంటి వేళ మలయాళ దర్శకుడు, నటుడు బసిల్ జోసెఫ్‌తో బన్నీ ఓ భారీ సినిమా చేయబోతున్నారంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో 'శక్తిమాన్' తరహా సినిమా రాబోతుందంటూ సోషల్ మీడియాలో తెగ పోస్టులు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ వార్తలపై బసిల్ జోసెఫ్ రియాక్ట్ అయ్యారు. "శక్తిమాన్ చిత్రంలో బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ లీడ్ రోల్ చేస్తున్నారు. ఆయనతోనే ఆ సినిమా ఉంటుంది. అందులో అల్లు అర్జున్ లేరు." అంటూ బసిల్ క్లారిటీ ఇచ్చారు. మూడు సినిమాలుశక్తిమాన్ అంటూ 90లలో ఓ సీరియల్ వచ్చిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఇది పెద్ద హిట్ అయింది. ఈ పాత్రతోనే ఓ భారీ సినిమా రూపొందించాలని బాలీవుడ్ ఎప్పటి నుంచో ట్రై చేస్తుంది. అయితే 'మిన్నల్ మురళీ' అంటూ బసిల్ జోసెఫ్ 2021లో తీసిన సూపర్ హీరో చిత్రం బ్లాక్ బస్టర్ అయింది. ఈ సినిమాని బసిల్ హ్యాండిల్ చేసిన విధానం అందరినీ ఫిదా చేసింది. దీంతో ఆయన శక్తిమాన్ అంటూ ఓ సినిమా తీయాలని డిసైడ్ అయ్యారు. దీనికి రణ్‌వీర్ సింగ్‌ని హీరోగా తీసుకున్నట్లు టాక్ వచ్చింది. కానీ ఇంతలో అల్లు అర్జున్ ఇందులో శక్తిమాన్ పాత్ర పోషిస్తున్నారంటూ రూమర్స్ వచ్చాయి. దీంతో తాజాగా బసిల్ క్లారిటీ ఇచ్చారన్నమాట. అయితే బన్నీతో సినిమా ఉందా లేదా అనే ప్రశ్నకి కూడా బసిల్ ఆన్సర్ ఇవ్వలేదు. ప్రస్తుతం ఇది చర్చల స్టేజ్‌లో ఉందని సమాచారం. అతి త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందట. పుష్ప 2 విజయం తర్వాత అల్లు అర్జున్.. అట్లీతో ఓ భారీ ప్రాజెక్ట్ ప్రకటించారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ సినిమా రూపొందనుంది. ఇందులో దీపిక పదుకొణె హీరోయిన్ అని టాక్. అలానే త్రివిక్రమ్‌తో మైథాలజీ బ్యాక్‌గ్రౌండ్‌లో ఓ భారీ చిత్రాన్ని బన్నీ చేస్తున్నారు. ప్రస్తుతం ఇది స్క్రిప్ట్ దశలో ఉంది. ఇందులో కార్తికేయగా బన్నీ కనిపిస్తారని సమాచారం. ఈ రెండింటితో పాటు బసిల్ జోసెఫ్ సినిమా కూడా బన్నీ చేయబోతున్నారని సమాచారం.